# తెలంగాణ ముచ్చట్లు

TELANGANA MUCHATLU

అనునిత్యం ప్రజల పక్షం

TELTEL12273

ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

తెలుగు దిన పత్రిక



**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలవడుతున్న
తెలంగాణ ముచ్చట్లు దిన పత్రికలో
పనిచేయుటకు జిల్లా బ్యూరో , స్టాఫ్ రిపోర్టర్లు,
నియోజకవర్గ ఆర్.సి.లు, మండల స్థాయి రిపోర్టర్లుగా
పనిచేయుటకు ఆసక్తి, ఉత్సాహం కలిగిన
యువతి యువకులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

9493669669, 9391230209



వరంగల్ సంపుటి : 2 సంచిక : 298 సోమవారం 21- 04 - 2025 పేజిలు : 08 వెల : 5

www.telanganamuchatlu.in


# తెలంగాణలో కొలువుల జాతర




**తెలంగాణ ముచ్చట్లు :** హైదరాబాద్: ఆర్టీసీలో 3038 ఉద్యోగాలకు త్వరలోనే నోటిఫికేషన్ విడదల చేస్తామని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. ఆర్టీసీలో సుదీర్ఘ కాలం తర్వాత ఉద్యోగాల భర్తీ ప్రక్రియ ప్రారంభిస్తుండటం పట్ల మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు. ఆర్టీసీలో ఖాళీగా ఉన్న 3,038 ఉద్యోగాల భర్తీకి ఇప్పటికే ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని.. త్వరలోనే నోటిఫికేషన్ విడుదల చేసి సాధ్యమైనంత త్వరగా ఉద్యోగాల భర్తీ ప్రక్రియ పూర్తి చేస్తామని మంత్రి పొన్నం తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజాపాలన ప్రభుత్వం ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం అందిస్తుందని దీని ద్వారా ఆర్టీసీలో మహిళా ప్రయాణికుల సంఖ్య భారీగా పెరిగిందని మంత్రి పొన్నం తెలిపారు. ఇప్పటి వరకు ఆర్టీసీలో 165 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారని.. వారు 5500 కోట్ల రూపాయలు ఆదా చేసినట్లు వెల్లడించారు. ఇప్పటికే మహాలక్ష్మి కోసం కొత్త బస్సులు కొనుగోలు చేశామని ఇప్పుడు ఉద్యోగాల భర్తీకి ఆర్టీసీ సన్నద్ధం అయిందని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఈ పోస్టులకు త్వరలోనే నోటిఫికేషన్ విడుదల చేసి భర్తీ చేయనున్నట్లు స్పష్టం చేశారు.

ఇప్పటికే ప్రజా పాలన ప్రభుత్వంలో నిరుద్యోగులకు పెద్దపీట వేస్తూ దాదాపు 60 వేలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేశామని ఈ సందర్భంగా మంత్రి పొన్నం గుర్తుచేశారు. ఇప్పుడు మరోసారి భారీస్థాయిలో ఉద్యోగాల నోటిఫికేషన్లను.. జాబ్ క్యాలండర్ ప్రకారం విడుదల చేయనున్నామని ప్రకటించారు. నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని బాగా ప్రిపేర్ కావాలని సూచించారు. ఆర్టీసీలో సుదీర్ఘ కాలం తర్వాత ఉద్యోగాల భర్తీ జరుగుతుండటంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కలకి మంత్రి పొన్నం ప్రభాకర్ ధన్యవాదాలు తెలిపారు.

**ఆర్టీసీలో భర్తీ చేసే ఉద్యోగాలివే..**

ఆర్టీసీలో మొత్తం 3038 ఉద్యోగాలను తెలంగాణ ప్రభుత్వం భర్తీ చేయనుంది. వాటిలో..

డ్రైవర్ –2000
శ్రామిక్ –743
డిప్యూటీ సూపరింటెండెంట్ (ట్రాఫిక్) – 84
డిప్యూటీ సూపరింటెండెంట్ (మెకానికల్) – 114
డిపో మేనేజర్/ అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ – 25
అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్ – 18
అసిస్టెంట్ ఇంజనీర్ (సివిల్) – 23
సెక్షన్ ఆఫీసర్ (సివిల్) –11
అకౌంట్ ఆఫీసర్స్ – 6
మెడికల్ ఆఫీసర్స్ జనరల్ – 7
మెడికల్ ఆఫీసర్స్ స్పెషలిస్ట్ – 7

ఉద్యోగాలు భర్తీ చేస్తున్నట్లు రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు.

## బిందె నీటి కోసం ప్రాణాలు పణంగా పెట్టాల్సిందే.



**తెలంగాణ ముచ్చట్లు :** మహారాష్ట్రలోని నాసిక్ జిల్లా బోరిచివారి గ్రామంలో చుక్క నీటి కోసం మహిళలు ప్రాణాలను పణంగా పెడుతున్నారు. బిందె నీటి కోసం మహిళలు సమీపంలో ఉన్న బావి వద్దకు చేరుకొని నీటిని తోడుకోవాల్సి వస్తుంది. అయితే బావిలో కూడా నీరు అడుగంటడంతో ఓ మహిళ బావి లోపలికి దిగి బిందెను నింపితే కాని తీసుకెళ్లలేని పరిస్థితి నెలకొంది. బావి లోపలికి దిగే క్రమంలో కొద్దిగా అదుపుతప్పినా సదరు మహిళకు ప్రమాదం తప్పదు. ఈ ఘటనకు సంబంధించిన షాకింగ్ వీడియో ఇప్పుడు ఇంటర్‌నెట్‌లో వైరల్‌గా మారి చక్కర్లు కొడుతోంది.ఒక మహిళ తెగిపోతున్న ఒక తాడును పట్టుకుని, ఎండిపోయిన, పాడుబడిన బావిలోకి నెమ్మదిగా దిగుతుంది. ఆమె పాదాలు దాని లోపలి గోడ వెంట పొదిగిన అసమాన రాళ్లపై జాగ్రత్తగా పెట్టుకుంటూ అతి కష్టం మీద కిందకు దిగుతోంది. ఆ బావి చుట్టూరా నీళ్ల కోసం వచ్చిన మహిళలు, గ్రామస్తులు ఆందోళనగా చూస్తున్నారు. వారిలో కొంత మంది మగవారు కూడా ఉన్నారు. అందరూ భయానక నిశ్శబ్దంతో చూస్తున్నారు. ప్రతి ఒక్కరి గుండె భయంతో కొట్టుకుంటోంది. ప్రతి ఒక్కరి కళ్ళు బావిలోకి దిగుతున్న మహిళ పాదాల వైపు చూస్తున్నాయి.

## దేశ కార్పొరేట్ రంగం రూపురేఖలు మార్చడంలో కంపెనీ సెక్రటరీల కీలక పాత్ర:




**తెలంగాణ ముచ్చట్లు :** హైదరాబాద్‌లో ఇనిస్టిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రటేరియస్ ఆఫ్ ఇండియా భవన నిర్మాణానికి కేంద్రమంత్రి జి. కిషన్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. %×జూ×% హైదరాబాద్ చాప్టర్ నూతన భవనానికి భూమిపూజ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అభివృద్ధి చెందిన దేశాలతో పోటీ పడేలా కంపెనీ సెక్రటరీలు కీలక పాత్ర పోషించాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. . ఇనిస్టిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రటేరియస్ ఆఫ్ ఇండియా నూతన భవన నిర్మాణంలో కీలక ముందడుగు పడింది. ఖైరతాబాద్‌లో %×జూ×% హైదరాబాద్ చాప్టర్ బిల్డింగ్‌కు నిర్మాణానికి భూమిపూజ చేశారు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి. ఈ సందర్భంగా.. దేశ కార్పొరేట్ రంగానికి రూపురేఖలు తీసుకురావడంలో కంపెనీ సెక్రటరీలు కీలక పాత్ర

2లో

## రెండు ప్రముఖ సంస్థలతో కీలక ఒప్పందాలు

**తెలంగాణ ముచ్చట్లు :** తెలంగాణకు పెట్టుబడుల వరద పారించాలనే లక్ష్యంతో జపాన్‌లో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అండ్ టీమ్ బిజీ బిజీగా పర్యటిస్తోంది. నాలుగు రోజులుగా జపాన్‌లోనే ఉంది తెలంగాణ రైజింగ్ బృందం. ఇంతకీ ఈ టీమ్ నాలుగో రోజు ఎక్కడెక్కడ పర్యటించింది. ఏమేం ఒప్పందాలు జరిగాయి? తెలుసుకుందాం.జపాన్?లో పర్యటిస్తున్న తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం.. కితాక్యూషూ నగరాన్ని సందర్శించింది. నగర మేయర్ కజుహిసా టకేచీని తెలంగాణ బృందం కలిసింది. ఈ సందర్భంగా అక్కడి సాంప్రదాయ రీతిలో ఘన స్వాగతం పలికారు. ఒకప్పుడు జపాన్‌లో అత్యంత కాలుష్యంతో ఉన్న నగరమే ఈ కితాక్యూషూ. అక్కడి గాలి, నీరు, నేల విషపూరితంగా ఉండేవి. కానీ ఇప్పుడు ఈ నగరం పర్యావరణ పరిరక్షణలో



ప్రపంచానికే ఉత్తమ ఉదాహరణగా నిలిచింది. ఆ నగరం అంతగా ఎలా అభివృద్ధి చెందింది. ఎలాంటి ప్రణాళికలు అమలుచేశారనే వివరాలను తెలంగాణ బృందం

2లో

## హైదరాబాద్‌లో చంద్రబాబు జన్మదిన వేడుకలు

**తెలంగాణ ముచ్చట్లు :** హైదరాబాద్: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదినం సందర్భంగా హైదరాబాద్, మణికొండ పంచవటి సాయిలక్ష్మీ కాలనీలో చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నందమూరి రామకృష్ణా, సినీ నటుడు, మాజీ ఎంపీ మురళీమోహన్ తెలంగాణ టీడీపీ వైస్ ప్రెసిడెంట్ నందమూరి సుహాషిని హాజరయ్యారు. ఇంకా ఏపీ స్టేట్ క్రియేటివ్ కల్చర్ చైర్‌పర్సన్ పొడపాటి తేజస్విని , ఏపీ టీటీడీ బోర్డు మెంబర్ నర్సిరెడ్డి, తెలుగు టీవీ అండ్ ఓటీటీ కౌన్సిల్ ప్రెసిడెంట్ ప్రసాద్ రావు



2లో

## వారిది అవకాశవాద కూటమి: ఖర్గే

**తెలంగాణ ముచ్చట్లు :** బక్సర్: బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్కేవలం కుర్చీ కోసమే పార్టీలు మారుతుంటారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అన్నారు. రాష్ట్రంలో జేడీయూ–బీజేపీ కూటమిని 'అవకాశవాద' కూటమిగా పేర్కొన్నారు. బక్సర్‌లోని దాల్‌సాగర్ స్టేడియంలో కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన "జై బాపు, జై భీమ్, జై సంవిధాన్" ర్యాలీలో ఖర్గే ఆదివారంనాడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ ఏడాది చివర్లో బీహార్‌లో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో



2లో

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
TELTEL12273
అనుదినం ప్రజల పక్షం
ఎడిటర్: బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక
సోమవారం 21-04- 2024


# దేశ కార్పొరేట్ రంగం రూపురేఖలు మార్చడంలో కంపెనీ సెక్రటరీల కీలక పాత్ర: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

తెలుకుంది. మురసాకి పోషించారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. కార్పొరేట్ గవర్నెన్స్‌కు %×జూ×% హైదరాబాద్ చాప్టర్ కీలక ఘట్టమని గుర్తు చేశారు. ప్రపంచవ్యాప్తంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో హైదరాబాద్ కూడా ఒకటి కావడం సంతోషకరమని చెప్పారు. ఇంటెలెక్చువల్స్ కోసం ప్రపంచమంతా భారత్ వైపు చూస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. కార్పొరేట్ కంపెనీలు విలువలను పాటిస్తూ పారదర్శకంగా చట్టాలను అనుసరించేలా చేస్తూ దేశ కార్పొరేట్ గవర్నెన్స్‌కు కంపెనీ సెక్రటరీలు వెన్నెముకలా నిలిచారన్నారు. దేశంలో కార్పొరేట్ సంస్కృతిని పెంపొందించడంతోపాటు దేశీయ వ్యాపారంపై నమ్మకం కలిగేలా చేశారని ప్రశంసించారు. ఈ నమ్మకంతోనే దేశవిదేశాల పెట్టుబడిదారులు భారత్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నారని గుర్తు చేశారు. ఈ క్రమంలోనే.. 2047 నాటికి భారత్.. వికసిత భారత్‌గా ఎదిగేందుకు.. ప్రపంచ దేశాల్లో వ్యాపార రంగం అభివృద్ధి చెందేందుకు %×జూ×%లు కృషి చేయాలని పిలుపునిచ్చారు కిషన్‌రెడ్డి. ఇక.. ఇప్పటికే భారత్ ప్రపంచంలోనే 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని కిషన్‌రెడ్డి వెల్లడించారు. మరో రెండేళ్లలోనే 5 బిలియన్ మార్క్ దాటనుందని, కంపెనీ సెక్రటరీల ప్రొఫెషనల్ హార్డ్ వర్క్, అంకితభావం, విలువలతో కూడిన వ్యాపారం వల్లే ఇది సాధ్యమవుతుందని కేంద్ర మంత్రి చెప్పారు.

# రెండు ప్రముఖ సంస్థలతో కీలక ఒప్పందాలు

రివర్ మ్యూజియంతోపాటు ఎన్విరాన్‌మెంట్ మ్యూజియం, ఎకో టౌన్ సెంటర్‌నూ సందర్శించింది రేవంత్ టీమ్. తెలంగాణ యువతకు విదేశాల్లో ఉద్యోగ అవకాశాలను విస్తరించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగేసింది. జపాన్‌లోని రెండు ప్రముఖ సంస్థలైన టెర్న్, రాజ్ గ్రూప్‌లతో రాష్ట్ర ప్రభుత్వం ఎంవోయూలు కుదుర్చుకుంది. ఈ ఒప్పందాలతో హెల్త్ కేర్‌తోపాటు పలు రంగాల్లో జపాన్ సహకారం విస్తరించనుంది. ఈ ఒప్పందాలతో ఆరోగ్యరంగంలో 200, ఇంజినీరింగ్‌లో 100, టూరిజంలో 100, నిర్మాణరంగంలో 100 ఉద్యోగ అవకాశాలు రానున్నాయి. టోక్యో చేరిన తొలి రోజే జపాన్ పారిశ్రామిక దిగ్గజం మారుబెనీ కార్పొరేషన్‌తో భారీ ఒప్పందం కుదిరింది. ఫ్యూచర్ సిటీలోని 600 ఎకరాల్లో నెక్స్ట్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్క్‌ను ఈ సంస్థ అభివృద్ధి చేయనుంది. ప్రారంభ దశలోనే వెయ్యి కోట్ల రూపాయల పెట్టుబడి పెట్టేందుకు సిద్ధమైంది. ఈ పార్క్ ద్వారా మరిన్ని జపాన్, మల్టీనేషనల్ కంపెనీలు వచ్చే అవకాశం ఉందని ప్రభుత్వం అంచనా వేస్తోంది. మొత్తంగా ఈ ప్రాజెక్ట్ ద్వారా 5 వేల కోట్లకుపైగా పెట్టుబడులు.. 30 వేలకు పైగా ఉద్యోగాలు కల్పించబడే అవకాశం ఉందని ప్రభుత్వం చెప్తోంది. టోక్యోలోని సోనీ ప్రధాన కార్యాలయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం సందర్శించింది. అనుబంధ సంస్థ అయిన క్రంచిరోల్ టాప్ ఎగ్జిక్యూటివ్‌లతో రేవంత్ భేటీ అయ్యారు. యానిమేషన్, వీఎఫ్ఎక్స్, గేమింగ్ రంగాల్లో హైదరాబాద్‌ను హబ్‌గా అభివృద్ధి చేయాలని సీఎం ప్రతిపాదించారు. అలాగే, టోక్యోలోని జపాన్ ఇంటర్నేషనల్ కోఆపరేషన్ ఏజెన్సీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో సీఎం రేవంత్ పాల్గొన్నారు. మెట్రో ఫేజ్-2, మూసీ పునరుజ్జీవన ప్రాజెక్ట్, రీజనల్ రింగ్ రోడ్డు లాంటి మెగా ప్రాజెక్టులకు రూ. 11వేల 693 కోట్ల విదేశీ రుణం ఇవ్వాలని కోరారు. హైదరాబాద్ నగరాన్ని టోక్యో తరహాలో అభివృద్ధి చేసేందుకు ఈ ప్రాజెక్టులు మైలురాయిగా నిలుస్తాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. మరో రెండు రోజులు జపాన్‌లో పర్యటించనుంది తెలంగాణ బృందం. రూ. 50వేల కోట్ల పెట్టుబడులే లక్ష్యంగా జపాన్‌లో పర్యటిస్తున్న రేవంత్ టీమ్.. లక్ష్యాన్ని సాధిస్తుందా.. లేదా.. చూడాలి మరి..!

# జై బాబు,జై భీమ్,జై సంవిధాన్ నినాదంతో ఉద్యమిద్దాం.

- పార్లమెంటు సాక్షిగా రాజ్యాంగాన్ని బిజెపి అనుగదొక్కాలని చూస్తుంది.
- ఏఐసీసీ కార్యదర్శి,తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జ్ విశ్వనాథన్ పెరుమాళ్,వర్ధన్నపేటఎమ్మెల్యే నాగరాజు.

**హసన్ పర్తి,తెలంగాణ ముచ్చట్లు.**
వర్ధన్నపేట నియోజకవర్గం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 66వ డివిజన్ హసన్ పర్తిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు ఆధ్వర్యంలో ఆదివారం రోజు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐసీసీ కార్యదర్శి,తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జ్ విశ్వనాథన్ పెరుమాళ్ హాజరై పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథ్ పెరుమాళ్ మాట్లాడుతూ బీజేపి అంబేద్కర్ ను అవమానిస్తూ రాజ్యాంగాన్ని కించపరిచేలా ఆర్ఎస్ఎస్ బిజెపిలు ఏ విధంగా వివరిస్తున్నాయో ప్రజలకు తెలియజేస్తామన్నారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బిజెపి పార్టీ అణగదొక్కాలని చూస్తుందని అమిత్ షా అంబేద్కర్ ను పార్లమెంటు సాక్షిగా అవమానించారుని అన్నారు. జై బాబు జై భీమ్,జై సంవిధాన్ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతి గ్రామంలో,డివిజన్ లో,వార్డులలో పాదయాత్ర చేయాలని విశ్వనాథ్ పెరుమాళ్ తెలిపారు. అంబేద్కర్ పై అమిత్ షా వాఖ్యలు దేశ సమాజం క్షమించదని జై బాబు,జై భీమ్,జై సంవిధాన్ నినాదాన్ని క్షేత్రస్థాయిలో బలంగా తీసుకెళ్లాలని జై బాబు జై భీమ్ జై సంవిధాన్ ఆశయాలకు తగ్గట్టుగానే ఇక్కడ రాష్ట్ర ప్రభుత్వం విధి విధానాలను రూపొందిస్తున్నారని రాష్ట్రంలో విప్లవాత్మక కార్యక్రమాలు తీసుకురావడం జరుగుతుందని బిసి కులగనన,ఎస్సీ వర్గీకరణ బిల్లులు ఆమోదం సామాజిక విప్లవం తీసుకువస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కలిసికట్టుగా ఉండి కార్యాచరణలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.

వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు మాట్లాడుతూ...

పార్లమెంటు సాక్షిగా రాజ్యాంగాన్ని బిజెపి పార్టీ అణగదొక్కాలని చూస్తుందని అమిత్ షా అంబేద్కర్ ను పార్లమెంట్ సాక్షిగా అవమానించారన్నారు. రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. గత పదేళ్లకు పైగా దేశాన్ని పాలిస్తున్న బీజేపీ రాజ్యాంగాన్ని అవమానిస్తూ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ అప్రజాస్వామ్య పాలన సాగిస్తుందని






నేడు పేద బడుగు బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరడం లేదని ప్రధానికి పేద ప్రజల కంటే బడా బాబులే ముఖ్యమని అన్నారు ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలని అంబేద్కర్ ఆశయాలను సిద్ధాంతాలను దేశంలో అమలు చేయాల్సిన సమయం వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో కూడా చైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి,నగర మేయర్ గుండు సుధారాణి,ఏఐసీసీ కోఆర్డినేటర్ పులి అనిల్ కుమార్,హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రావు నర్సింహారెడ్డి,ఆత్మకూర్ ఏఎంసీ వైస్ చైర్మన్ తంగళ్ళపల్లి తిరుపతి,హసన్ పర్తి మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వీర సుధాకర్,డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కనపర్తి కిరణ్,మాజీ మండల అధ్యక్షుడు మేడిపల్లి మదన్ గౌడ్,ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గొర్రె కిరణ్ కుమార్,నరసింహా రాములు, ఎల్ఐసి వెంకన్న,ఆరెల్లి వెంకటస్వామి,తాళ్ల మధు,వీసం సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో చంద్రబాబు జన్మదిన వేడుకలు

ఎమ్మెల్సీ బీద రవిచంద్ర , తెలంగాణ మాజీ టీడీపీ ప్రెసిడెంట్, టీడీపీ పొలిట్ బ్యూరో బక్కాని నరసింహులు, టీడీపీ నేషనల్ స్పోక్స్ పర్సన్ జోష్ణ , ప్రొడ్యూసర్ ఫిలిం యాక్టర్ బండ్ల గణేష్, వీరమాచినేని రామ కృష్ణ, వ్యాపార ప్రముఖులు, రాజకీయ విశ్లేషకులు, టీడీపీ పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలు హాజరయ్యారు.

# వారిది అవకాశవాద కూటమి: ఖర్గే

ఎన్డీయే ప్రభుత్వాన్ని అధికారం నుంచి తప్పించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. "నితీష్ కుమార్, బీజేపీ మధ్య పొత్తు అవకాశవాద పొత్తు. ఇది రాష్ట్ర ప్రజలకు మేలు చేసేది కాదు. నితీష్ కుమార్ కేవలం కుర్చీ (సీఎం సీటు)కోసమే పార్టీలు మారుతుంటారు. మహాత్మాగాంధీ హంతకుల ఐడియాలజీ కలిగిన వారితో ఆయన చేతులు కలిపారు" అని ఖర్గే విమర్శించారు. ఇటీవల ముగిసిన పార్లమెంటు సమావేశాలను ఆయన ప్రస్తావిస్తూ, అభివృద్ధి అంశాలపై కంటే విభజన అంశాలపైనే ప్రభుత్వం ఎక్కువగా దృష్టి సారించిందని చెప్పారు. పార్లమెంటు సెషన్‌లో ఎక్కువ సమయం వక్ఫ్ బిల్లుపై చర్చతోనే నడిచిందన్నారు. హిందువులు, ముస్లింల గురించి మాట్లాడి ప్రజలను తప్పుదారి పట్టిస్తే ఓట్లు పడతాయనే అభిప్రాయంతో మోదీ, బీజేపీ నేతలు ఉంటారని, ఇక పనిచేయాల్సిన అవసరం ఏముందని ఖర్గే ప్రశ్నించారు.

# సత్తుపల్లి డిస్పెన్సరీనీ ఏరియా హాస్పిటల్ గా ఆధునికరించాలి

## బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్



**సత్తుపల్లి, ఆర్ సి, తెలంగాణ ముచ్చట్లు:**
సింగరేణి స్థానిక సత్తుపల్లి పట్టణంలో కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఆదేశాల మేరకు సింగరేణి జె.వి.ఆర్ డిస్పెన్సరీని సందర్శించిన బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్, ఐ.ఎన్.టి.యు.సి నాయకులు. డిస్పెన్సరీ ఉద్యోగులతో పలు సమస్యలపై చర్చించారు. డిస్పెన్సరీని అన్ని వసతులతో కూడిన ఏరియా హాస్పిటల్ గా ఆధునికరించాలని తీగల క్రాంతి కుమార్ డిమాండ్ చేశారు.
తీగల మాట్లాడుతూ.. సింగరేణి సంస్థ సత్తుపల్లిలో బొగ్గు ఉత్పత్తి ప్రారంభించి సుమారు 20 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఉద్యోగులకు సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్నారని తెలియజేశారు. 2014 లో సత్తుపల్లిలో సింగరేణి యాజమాన్యం డిస్పెన్సరిని ఏర్పాటు చేశారు. డిస్పెన్సరీలో అనేక సమస్యల వల్ల ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నారని ముఖ్యంగా డిస్పెన్సరీలో మరియు సంజీవని అంబులెన్స్ లో కార్డియాక్ మానిటర్ ఏర్పాటు చేయాలని, డిస్పెన్సరీ కి వచ్చే ఉద్యోగులకు వెయిటింగ్ రూమ్, డిస్పెన్సరీ స్టాఫ్ బైక్ షెడ్, మ్యాన్ పవర్, స్టాఫ్ నర్స్, స్కావెంజర్ లను ఏర్పాటు చేయాలని కోరారు. సత్తుపల్లిలో జే.వి.ఆర్ ఓసి, కిష్టారం ఓసి, జే.వి.ఆర్ సి.హెచ్.పి మరియు సింగరేణి సంస్థ అనుబంధ ప్రైవేట్ ఓబీ కంపెనీలలో సుమారు 3500 మంది కార్మికులు వారి కుటుంబ సభ్యులు నివసిస్తున్నారు. సింగరేణి సంస్థకే తలమానికంగా సత్తుపల్లి నుండి సుమారు 15 మిలియన్ టన్నులకు ఉత్పత్తి మరియు రవాణా చేస్తున్న సందర్భంగా ఉద్యోగుల సంక్షేమానికి కృషి చేయాలని కోరారు. సంబంధిత సింగరేణి యాజమాన్యం, అధికారులు స్పందించి డిస్పెన్సరిని అన్ని వసతులతో ఆధునికరించి, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.
ఈ కార్యక్రమంలో, బాలాజీ ( ఫిట్ సెక్రటరీ, కిష్టారం ఓసి ), నాగేశ్వరరావు ( ఫిట్ సెక్రటరీ, జె.వి.ఆర్ సి.హెచ్.పి ), కోటేశ్వరరావు ( ఇంచార్జ్ ఫిట్ సెక్రెటరీ , జె.వి.ఆర్ ఓసి ) ఐ.ఎన్.టి.యు.సి కమిటీ నాయకులు పొట్టి కిరణ్, రషీద్, అశోక్, సతీష్, ప్రమీల ఇతర ముఖ్య నాయకులు ఉద్యోగులు పాల్గొన్నారు.

# రెండు తెలుగు రాష్ట్రాల నుంచి అతనొక్కడే!.

తాము అనుకున్నది సాధించాలని చాలా మంది కలలు కంటుంటారు..కానీ వాటిని సాధించేందుకు కొందరే కష్టపడతారు. ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా..వాటిని ఎదుర్కొని నిలబడి అనుకున్నది సాధించేవారు కొందరే ఉంటారు. అలాంటి కోవకు చెందిన కుర్రాడే ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడకు చెందిన ఆకర్ష్ చిట్టినేని. ఇతను అతి తక్కువ మంది ప్రవేశం పొందగలిగే ప్రతిష్ఠాత్మక డ్యూక్ యూనివర్సిటీలో అడ్మిషన్ దక్కించుకున్నాడు. రెండు తెలుగు రాష్ట్రా నుంచి ఈ డ్యూక్ యూనివర్సిటీలో కేవలం ఆకర్ష్ మాత్రమే చోటు దక్కించుకోగా.. దేశ వ్యాప్తంగా ఆరుగురు అడ్మిషన్లు సాధించారు. క్యూఎస్ వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకిగ్స్‌లో ఆరో స్థానంలో నిలిచిన ఆకర్ష్ చిట్టినేనికి అమెరికాలోని 40 ప్రతిష్టాత్మక యూనివర్సిటీస్ నుంచి ఆఫర్స్ వచ్చాయి. వీటితో పాటు రూ. 25 కోట్ల విలువైన స్కాలర్‌షిప్ ఆఫర్ పొందడంతో.. ప్రపంచ స్కాలర్‌ల ఎలైట్ లీగ్‌లోకి అకర్ష్ చేరాడు. ఈ ఆగస్ట్ నెలలో అకర్ష్ ఈ ప్రతిష్ఠాత్మక అమెరికన్ విశ్వవిద్యాలయంలో అడుగు పెట్టనున్నాడు.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
TELTEL12273
అనునిత్యం ప్రజల పక్షం
తెలుగు దిన పత్రిక


# ఈస్టర్ వేడుకలు పాల్గొన్న మాజీ ఎంపిపి!



**సత్తుపల్లి, ఆర్ సి, తెలంగాణ ముచ్చట్లు:**
తల్లాడ: ఆదివారం స్థానిక పరంజ్యోతి చర్చి నందు జరిగిన ఈస్టర్ పండుగ వేడుకలలో పాల్గొన్న తల్లాడ మాజీ ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు. ముందుగా కేక్ కటింగ్ చేసి పంపిణీ చేశారు. అనంతరం దొడ్డా మాట్లాడుతూ.. ఏసుక్రీస్తు సర్వ మానవాళి శ్రేయస్సు కోసం మరణించి లేచిన మహోన్నతుడు దేవుని బిడ్డ అని కొనియాడారు.
ఈ కార్యక్రమంలో క్రైస్తవులు, నేతలు వీర మోహన్ రెడ్డి, వెంకటలాల్, రమేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

# గిన్నెస్ వరల్డ్ రికార్డు సాధించిన పాస్టర్ కు సన్మానం

## పాస్టర్ జిసి.పాల్ ను ఘనంగా సన్మానించిన సంఘ సభ్యులు



**వనపర్తి ,తెలంగాణ ముచ్చట్లు:**
కొత్తకోట పట్టణానికి చెందిన పాస్టర్ జిసి.పాల్ గిన్నిస్ వరల్డ్ రికార్డు లో చోటు దక్కించుకున్న సందర్భంగా.. యేసు ప్రభువు ప్రార్ధన మందిరం సంఘ సభ్యులు ఆదివారం పాస్టర్ జిసి.పాల్ ను శాలువా తో ఘనంగా సన్మానించారు. క్రిస్టియాన్ సంగీత పోటిల్లో వరల్డ్ రికార్డు సాదించిన విషయం అందరికి విధితమే. ప్రపంచ స్థాయిలో మ్యూజిక్ ప్రదర్శనలో, అతడికి గిన్నిస్ వరల్డ్ రికార్డులో చోటు సంపాదించిన నేపథ్యంలో సంఘ సభ్యులు పాస్టర్ జిసి.పాల్ ను, పాస్టర్ అమ్మ మణి గారిని ఘనంగా సన్మానించడం జరిగింది. సన్మానించిన వారిలో, బి. నర్సింహులు (ఏ ఎస్ఐ –సిఐఎస్ఎఫ్), బి.లత, సురేందర్ గిద్యోను, సెద్రక్, రిబ్కా, మన్నెమ్మ, అనిత, మేరీ గాయత్రి, బెన్సన్, బుజ్జి, పర?నా, బ్రైనర్డు, ఐజాక్ ఇస్సాకు పిల్లలు, మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# అన్నదాతలకు అధైర్యం వద్దు

## తడిసిన ప్రతి గింజను కొంటాం

## వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి



**వనపర్తి ,తెలంగాణ ముచ్చట్లు:**
అకాల వర్షాలకు కొనుగోలు కేంద్రాలలో ఎక్కడైనా వరి ధాన్యం తడిసిన అన్నదాతలు అధైర్య పడాల్సిన అవసరం లేదని తడిసిన ధాన్యాన్ని సైతం చివరి గింజ వరకు కొంటామని వనపర్తి శాసనసభ్యులు మేఘారెడ్డి పేర్కొన్నారు.ఆదివారం సాయంత్రం కురిసిన అకాల వర్షానికి పెద్దమందడి, ఖిల్లా ఘణపురం మండలాల్లోని పలు గ్రామాలలో అకాల వర్షానికి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలోని ధాన్యం తడిసిపోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేయడంతో స్పందించిన ఆయన ఎవ్వరు అధైర్య పడాల్సిన అవసరం లేదని చివరి గింజ వరకు తడిసిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేస్తామని అన్నదాతలకు భరోసా కల్పించారు.

# ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

## –సేవ కార్యక్రమాలు నిర్వహించిన భైరపాక ప్రభాకర్



**స్టేషన్ ఘనపూర్,తెలంగాణ ముచ్చట్లు:**తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు,ఆంధ్రప్రదేశ్ సిఎం నారా చంద్రబాబు నాయుడు 75వ పుట్టినరోజు సందర్భంగా స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. నియోజకవర్గ టీడీపీ నాయకులు భైరపాక ప్రభాకర్ ఆధ్వర్యంలో ఫాతిమా నగర్‌లోని 'హౌస్ ఆఫ్ జాయ్' అనాథ ఆశ్రమంలో కేక్ కట్ చేసి, అన్నదానం నిర్వహించారు.
ఈ సందర్భంగా భైరపాక ప్రభాకర్ మాట్లాడుతూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి మకుటాయమానంగా



నిలిచిన నారా చంద్రబాబు నాయుడు సైబరాబాద్ నిర్మాణానికి బీజం వేసిన దార్శనిక నాయకుడిగా గుర్తు చేశారు. ఐటీ రంగానికి తెలంగాణను ప్రపంచానికి చాటిన ఘనత చంద్రబాబుకే దక్కిందని తెలిపారు.
విద్య, ఉద్యోగం, ఆరోగ్యం, ఆర్థిక రంగాల్లో యువతకు ప్రేరణనిచ్చే నాయకుడు చంద్రబాబు అని పేర్కొన్న ప్రభాకర్, ఆయనకు ఆయురారోగ్యాలు కలగాలని, ప్రజలకు మరింతగా సేవ చేసే అవకాశం భగవంతుడు కల్పించాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో హౌస్ ఆఫ్ జాయ్ బ్రదర్స్‌తో పాటు సిహెచ్. సురేష్, ఎం. శ్రీనివాస్, మౌనిక, రమేష్, వెంకటేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

# ధాన్య కొనుగోలు వేగవంతం చేయాలి..

**– అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి**
**–తల్లాడ మండలం రంగంబంజర ధాన్య కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చెందిన అదనపు కలెక్టర్**



**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
ధాన్య కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. ఆదివారం అదనపు కలెక్టర్ తల్లాడ మండలం, రంగంబంజర గ్రామంలో ఏర్పాటుచేసిన ధాన్య కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్, కొనుగోలు కేంద్రంలో ఇప్పటివరకు సేకరించిన ధాన్యం వివరాలు, ట్యాబ్ ఎంట్రీ, రైతులకు డబ్బు చెల్లింపు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ధాన్యం వచ్చిన వెంటనే నాణ్యతా ప్రమాణాలు పరిశీలించాలని, కొనుగోలు చేసిన ధాన్యం ట్యాబ్ ఎంట్రీ చేసి, సంబంధిత రైస్ మిల్లులకు తరలించాలని అన్నారు. కొనుగోలు కేంద్రంలో ఏర్పాటుచేసిన ఆటోమేటిక్ ప్యాడీ క్లినర్ ను అదనపు కలెక్టర్ పరిశీలించారు. పనితీరును అధికారులు, రైతులను అడిగి తెలుసుకున్నారు. కేంద్రంలో రైతులకు ఇబ్బందులు కలగకుండా అన్ని సదుపాయాల కల్పన చేస్తున్నట్లు అదనపు కలెక్టర్ అన్నారు. అదనపు కలెక్టర్ తనిఖీల సందర్భంగా జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, అధికారులు తదితరులు ఉన్నారు.

# సన్న బియ్యం పంపిణీ దేశానికే రోల్ మోడల్....

## ఆనందం వ్యక్తం చేస్తున్న సామాన్య ప్రజలు...

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వూడేం సారిక శ్రీనివాస్ రెడ్డి

**తెలంగాణ ముచ్చట్లు :**
ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా దొడ్డు బియ్యం పంపిణీలో పురుగులు , చెత్తాచెదారం నాసిరికమైన బియ్యం ఉండడంతో చాలామంది రేషన్ లబ్ధిదారులు బియ్యం తినలేక మార్కెట్ లో తక్కువ ధరకు విక్రయించుకునేవారని దీంతో మార్కెట్ లో అక్రమ రేషన్ బియ్యం ప్రారంభమైందని ప్రభుత్వం ఆర్థిక భారం భరిస్తూ పేదలకు ఇస్తున్న బియ్యం పక్కదారి పడుతుండడంతో పేదల కడుపు నింపడం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ పంపిణీలో మార్పులు తీసుకువచ్చి ప్రతి సామాన్య వ్యక్తికి సన్న బియ్యం పంపిణీ చేయాలని నిర్ణయంతో లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేయడం పట్ల సామాన్య ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని , ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీను నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్షాలు మాత్రం ప్రభుత్వం పై విమర్శలు చేస్తున్నారని ప్రభుత్వం రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీ ,ఉచిత బస్సు, ప్రతి రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని గజ్వేల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు




ఊడేం సారిక శ్రీనివాస్ రెడ్డిలు అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమ పథకాల మాటున పార్టీ నాయకులు కార్యకర్తలు దోచుకుతున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రతి సంక్షేమ పథకం సామాన్య ప్రజలకు అందాలని ఉద్దేశంతో ప్రజాపాలన కొనసాగిస్తున్నామని వారన్నారు . ప్రజల్లో కాంగ్రెస్ పార్టీపై పెరుగుతున్న విశ్వాసాన్ని టిఆర్ఎస్ బిజెపి పార్టీలు అడ్డుకోలేరని వారు పేర్కొన్నారు.గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధి లక్ష్యంగా మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి కృషి చేస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో అన్ని వార్డులలో మౌలిక వసతుల కోసం నిధులు మంజూరు అయ్యాయని ప్రతి వార్డులో సీసీ రోడ్లు నిర్మాణం చేయడం జరుగుతుందన్నారు . రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేస్తామని వారు ధీమా వ్యక్తం చేశారు.

తెలంగాణ TELANGANA MUCHATLU
అనునిత్యం ప్రజల పక్షం
TELTEL12273
ముచ్చట్లు
ఎడిటర్: బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
సోమవారం 21-04- 2024



# చిట్ట చివరి ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు చర్యలు.....

- డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు
- తక్కువ ఖర్చుతో అధిక ఆయకట్టు వచ్చే ప్రాజెక్టులకు ప్రాధాన్యత
- మధిర మండలంలో ఎత్తిపోతల పథకాలు, చెక్ డ్యాం నిర్మాణం, రోడ్డు నిర్మాణ, అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన డిప్యూటీ సి.ఎం.





**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
చిట్ట చివరి ఆయకట్టుకు సాగునీరందేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంచార్జ్ కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి మధిర మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసారు.

ఈ సందర్భంగా సిరిపురం గ్రామ శివారులో ఉప ముఖ్యమంత్రిని మంగళహారతులతో ఘనంగా స్వాగతం పలికి దారి వెంట పూల వర్షం కురిపిస్తూ మహిళలు తమ అభిమానాన్ని చాటుకున్నారు.

సిరిపురం గ్రామంలో 1240 ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో 6 కోట్ల 85 లక్షలతో చేపట్టిన చెక్ డ్యామ్ నిర్మాణ పనులకు, సిరిపురం గ్రామంలో ఐదు కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవన నిర్మాణానికి, 10 కోట్ల 31 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన మధిర ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ భవన నిర్మాణ పనులకు ఉపముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు.

మహాదేవపురం గ్రామంలో సుమారు 952 ఎకరాలకు సాగునీరు అందించేందుకు 12 కోట్ల 14 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన మహాదేవాపురం ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించి, రాయపట్నం గ్రామంలో 1079 ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో చేపట్టిన రాయపట్నం ఎత్తిపోతల పథకం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.

మధిర మునిసిపాలిటీ 3వ వార్డు, అంబారుపేటలో మధిర నుండి ములుగుమాడు వయా నిదానపురం వరకు ఉన్న రహదారిని 25 కోట్ల అంచనా వ్యయంతో రెండు వరసల రహదారిగా అభివృద్ధి చేయుటకు చేపట్టిన రోడ్డు విస్తరణ పనులకు ఉపముఖ్యమంత్రి, శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ మధిర మండలం సిరిపురం గ్రామంలో 1240 ఎకరాలకు సాగునీరు అందించే దిశగా వైరా నదిపై 6 కోట్ల 85 లక్షలతో చెక్ డ్యాం నిర్మిస్తున్నామని, చెక్ డ్యామ్ నిర్మాణం వల్ల పరిసర ప్రాంతాల్లో భూగర్భ జలాలు పెరిగి వ్యవసాయ వృద్ధికి దోహద పడతాయని, వేసవి, చలి కాలంలో భూగర్భ జలాల కొరత తగ్గిపోతుందని అన్నారు. చెక్ డాం పైన 3 చిన్న ఎత్తిపోతల పథకాలు ఉన్నాయని, చెక్ డ్యాం నిర్మాణం వల్ల బ్యాక్ వాటర్ 1.5 కిలో మీటర్ల వరకు ఉంటుందని, చిన్న ఎత్తిపోతల పథకాలకు సంవత్సరం పాటు నీరు అందుబాటులో ఉంటుందని, నది గర్భం సమీపంలో గల గ్రామాలలో భూగర్భ జలాలు అధికంగా పెరుగుతాయని ఉప ముఖ్యమంత్రి తెలిపారు.

గత ప్రభుత్వం భారీగా అప్పులు చేసి ఖర్చు చేసినప్పటికీ ఆయకట్టు సృష్టించడంలో వైఫల్యం చెందిందని, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తక్కువ ఖర్చుతో కూడుకున్న పనులు చేపట్టి అధిక ఆయకట్టు సాధించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని అన్నారు. పేదల సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలను ప్రజా ప్రభుత్వం సమాంతరంగా చేపడుతుందని అన్నారు. గత ప్రభుత్వం సృష్టించిన ఆర్థిక విద్వంసాన్ని సరిచేస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు.

మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షలకు పెంపు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా, 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్స్ చార్జిల పెంపు వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు.

కార్పోరేట్ కు దీటుగా మన పిల్లలు చదువుకోవాలని యంగ్ ఇండియా సమీకృత విద్యాలయాలను నిర్మిస్తున్నామని అన్నారు. అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని, మొదటి దశలో నిరుపేదలకు మంజూరు చేస్తామని అన్నారు.

రైతుల సంక్షేమం దిశగా రెండు లక్షల రుణమాఫీ, రైతు భరోసా, సన్న బియ్యం పండించిన రైతులకు క్వింటాల్ వడ్లకు 500 రూపాయల బోనస్, రైతు బీమా, ఉచిత విద్యుత్ కు పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేశామని అన్నారు.

మహిళలను సంపన్నులుగా చేసే దిశగా ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద వివిధ పనులు చేపట్టామని, ఇందిరమ్మ క్యాంటీన్ లు ఏర్పాటు, మండలాలలో పెట్రోల్ బంకుల ఏర్పాటు, రైస్ మిల్లులో ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని అన్నారు.

ఈ సమావేశంలో ఇరిగేషన్ ఖమ్మం సిఇ ఓ.వి. రమేష్ బాబు, విద్యుత్ శాఖ ఎస్ఇ శ్రీనివాసా చారి, ఆర్ అండ్ బి ఎస్ఇ యుగంధర్, ఇర్రిగేషన్ కల్లూరు సర్కిల్ ఎస్ఇ జి.వాసంతి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, ఇర్రిగేషన్ మధిర డివిజన్ ఇఇ సి.హెచ్. రామకృష్ణ, మధిర డిఇఇ వి. నాగ బ్రహ్మయ్య, సిరిపురం ఏఇఇ బి.శివ సాగర్, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బాలికలకు మెరుగైన వసతులతో విద్యా బోధన.....

-అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

-జిల్లాలోకి ఇతర రాష్ట్రాల ధాన్యం రాకుండా పకడ్బందీ చర్యలు

-ముదిగొండ మండలంలోని న్యూ లక్ష్మీపురం గ్రామంలో కేజీబీవి, వల్లభి చెక్ పోస్ట్ లను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్





**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో బాలికలకు మెరుగైన వసతులతో విద్యా బోధన అందించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

ఆదివారం ముదిగొండ మండలం, న్యూ లక్ష్మీపురం గ్రామంలో కేజీబీవి, వల్లభి సరిహద్దు చెక్ పోస్ట్ లను అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి కేజిబీవీలో అందిస్తున్న భోజనం, విద్యా బోధన, వసతుల వివరాలను విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు.

ప్రభుత్వ నిబంధనల ప్రకారం కేజీబీవీ నిర్వహణ పకడ్బందీగా ఉండాలని అన్నారు.


విద్యార్థులకు రెగ్యులర్ గా నాణ్యమైన భోజనం అందించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అంతకుముందు వల్లభి షేర్ మహమ్మద్ రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ను అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. మన జిల్లాలోకి ఇతర రాష్ట్రాల నుంచి ధాన్యం రవాణా జరిగేందుకు వీలు లేదని, పకడ్బందీగా నిఘా పెట్టాలని అన్నారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

# ఆర్జేసి కృష్ణ కు కల్వకుంట్ల కవిత పరామర్శ



**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:** ఖమ్మం జిల్లా పర్యటనలో భాగంగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఎమ్మెల్సీ ,ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర తో కలిసి కాలి గాయం నుండి కోలుకుంటున్న ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ నాయకులు ఆర్జేసి కృష్ణ ను ఆదివారం పరామర్శి%శీ%చారు. ఈసందర్భంగా కృష్ణ పూర్తిగా కోలుకొని ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు బానోతు హరిప్రియ, బానోతు చంద్రావతి, మదన్ లాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎం పి ఎల్ 2025 క్రికెట్ లీగ్ ప్రారంభించిన ప్రముఖ న్యాయవాది సామ, రాజేందర్ రెడ్డి



**తెలంగాణ ముచ్చట్లు :** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండల కేంద్రంలో ఆర్కిటిక్ ఓవర్సీస్ ఎడ్యుకేషన్ చామల ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మోటకొండూర్ ప్రీమియమ్ లిగ్ 2025 క్రికెట్ ను ప్రారంభించిన ప్రముఖ న్యాయవాది సామా రాజేందర్ రెడ్డి, చామల భానుచందర్ రెడ్డి, చామల ఉదయ్ చందర్ రెడ్డి ఆర్కిటిక్ ఓవర్సీస్ ఎడ్యుకేషన్ ఎం డి,చామల ఫౌండేషన్ వ్యవస్థాపకులు చామలా భానుచందర్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత డ్రగ్స్ మరియు ఆన్లైన్ బెట్టింగ్స్ పాల్పడుతూ ప్రాణాలు కోల్పోతున్నారని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఉద్దేశ్యంతో మరియు శారీరకంగా మానసికంగా ఉండేందుకు ఈ క్రీడలు ఉపయోగపడతాయని అన్నారు. 20 నుంచి 27 తేదీ వరకు ఆటలు కొనసాగుతాయని 22 టీములు ఈ ప్రీమియం లీగ్ పాల్గొంటున్నాయని తెలిపారు. స్నేహపూరితమైన వాతావరణంలో ఆటలు ఆడుకోవాలని గెలుపు ఓటమి సహజమని అన్నారు. ఈ కార్యక్రమంలో చామల సురేష్ రెడ్డి,కర్రె ప్రవీణ్, గోగికార్ సంపత్, బచ్చ ప్రదీప్,షీలా మహేష్, బీమార్జున్, బాల్డా మనోజ్, బొజ్జ అవినాష్, క్రీడాకారుల తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
TELTEL12273
తెలుగు దిన పత్రిక

## ఘనంగా ఖమ్మం 18వ డివిజన్లో నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు



**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదినం సందర్భంగా తెలుగుదేశం పార్టీ 18వ డివిజన్ నాయకులు రేపాల సీతారామయ్య ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలుగుదేశం పార్టీ ఖమ్మం పార్లమెంటు మాజీ అధ్యక్షులు కూరపాటి వెంకటేశ్వర్లు హాజరై భారీ కేక్ కట్ చేసి కార్యకర్తలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు ఖమ్మం ఉమ్మడి జిల్లాలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి ఈరోజు వరకు కూడా జిల్లా ప్రజలకు కనబడుతున్నది నిస్వార్ధ నాయకుడు సేవకుడు ప్రజా పరిపాలన అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు అని అన్నారు ఇప్పటికి కూడా తెలుగుదేశం పార్టీకి పెద్ద ఎత్తున కార్యకర్తలు ఉన్నారని రాబోయే రోజుల్లో పార్టీని బలోపేతం చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుత్తా సీతయ్య పార్లమెంట్ ఆడహక్కు కమిటీ సభ్యులు వడ్డె%శీ% విజయ్ గుండె పిన్ని నాగేశ్వరరావు డివిజన్ నాయకులు అత్తునూరి రాజు మల్లెల సత్యం శేఖర్ సాయి యువత పెద్ద ఎత్తున పాల్గొని టపాసులు కాల్చారు

## పువ్వాడ నాగేశ్వరరావు ని పరామర్శించిన కల్వకుంట్ల కవిత



**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:** ఆదివారం కల్వకుంట్ల కవిత ఖమ్మం పర్యటనలో భాగంగా సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు ఇంటివద్ద వారిని కలిసి ఆరోగ్య పరిస్థితితులను అడిగి తెలుసుకున్నారు వారి సతీమణి విజయలక్ష్మి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.వారితో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఉన్నారు.

## వెల్టూర్ గ్రామానికి 42 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

### -వెల్టూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి



**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:** పెద్దమందడి మండలం వెల్టూర్ గ్రామానికి 42 ఇందిరమ్మ ఇండ్లు మంజూరైనట్టు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగదీశ్వర్ రెడ్డి (బంగ్ల బాబు) ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదల సొంతింటి కలను నెరవేర్చాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో ఇందిరమ్మ ఇండ్లకు పెద్దపీట వేసిందనీ,కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీల్లో ఒకటేనా ఇందిరమ్మ ఇళ్లను ఎక్కువగా నిర్మించాలని ప్రభుత్వం భావిస్తుంది అని అన్నారు . ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక వేగంగా జరుగుతుందని, మొదటి విడతలో వెల్టూరు గ్రామానికి 42 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిందని జగదీశ్వర్ రెడ్డి తెలిపారు. మంజూరైన 42 మందికి మూడు రోజుల్లో లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. మొదటి విడత లోని 42 ఇందిరమ్మ ఇళ్లను గ్రామానికి మంజూరుకు కృషి చేసిన వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి కి జగదీశ్వర్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆదివారం కురిసిన అకాల వర్షాలకు రైతులు ధైర్య పడవద్దని తడిసిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులకు ఎమ్మెల్యే భరోసానిచ్చిన నేపథ్యంలో ఎమ్మెల్యేకు రైతులు తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా భూ భారతి చట్టం రూపకల్పన.....

- అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి
- మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక
- నేలకొండపల్లి మండలం రావిగూడెం గ్రామంలో నిర్వహించిన భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్



**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:** భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం నూతన ఆర్.ఓ.ఆర్. భూ భారతి చట్టం రూపకల్పన చేసిందని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

ఆదివారం నేలకొండపల్లి మండలంలోని రావిగూడెం గ్రామంలో నిర్వహించిన భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సు కార్యక్రమం లో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం భూ భారతి చట్టం రూపొందించిందని, ముందుగా రాష్ట్రంలోని 4 మండలాల్లో పైలెట్ ప్రాజెక్టు క్రింద ఈ చట్టం అమలు చేస్తున్నారని, వీటిలో మన ఖమ్మం జిల్లాలోని నేలకొండపల్లి మండలం ఒకటని అన్నారు.

గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించి వాటిని పరిష్కరించడం జరుగుతుందని అన్నారు.

భూ సమస్యలపై అధికారులు అందించిన ఆర్డర్లపై భూ భారతి చట్టం ప్రకారం అప్పీల్ చేసుకునే అవకాశం ఉందని, రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయంపై కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయంపై భూ ట్రిబ్యునల్ వద్ద అప్పీల్ చేసుకోవచ్చని, గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరాలు ఉంటే నేరుగా సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని, నేడు అప్పీల్ వ్యవస్థకు అవకాశం కల్పించిందని అన్నారు.

రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక చేస్తుందని, దీని ద్వారా భూ ఆక్రమణలకు చెక్ పెట్టవచ్చని అన్నారు.

భూ హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు అర్హులైన వారు మన జిల్లాలో నూతన చట్టం అమల్లోకి వచ్చిన ఏడాదిలోగా దరఖాస్తు చేసుకోవాలని, ఆ దరఖాస్తులను పరిశీలించి రెవెన్యూ డివిజన్ అధికారి, జిల్లా కలెక్టర్ ఒక నిర్ణయం తీసుకుంటారని,దరఖాస్తుదారునికి ఏమైనా అభ్యంతరాలు ఉంటే కలెక్టర్, భూమి ట్రిబ్యూనల్ లో అప్పీల్ చేసుకోవచ్చని అదనపు కలెక్టర్ తెలిపారు.

పెండింగ్ లో ఉన్న సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. పిఓటి, ఎల్.టి.ఆర్, సీలింగ్ చట్టాల ఉల్లంఘనలు లేని దరఖాస్తులను క్రమబద్ధీకరణ చేసి నాటి స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు, 100 రూపాయల అపరాధ రుసుం వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని, హక్కుల రికార్డులు వివరాలను నమోదు చేసి పాసు బుక్ జారీ చేస్తారని అన్నారు.

వారసత్వం లేదా వీలునామా ద్వారా భూమిపై హక్కుల సంక్రమిస్తే తహసిల్దార్ విచారణ జరిపి హక్కుల రికార్డుల్లో మ్యూటేషన్ చేస్తారని, నిర్ణిత గడువు లోగా పూర్తి చేయకుంటే ఆటోమేటిక్ గా మ్యూటేషన్ జరుగుతుందని అన్నారు.

భూ భారతి చట్టంపై అవగాహన కల్పించేలా కర పత్రాలను పంపిణీ చేశామని, ప్రజలు వీటిని గమనించాలని ఏమైనా సందేహాలు ఉంటే తీర్చడానికి అధికారులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని అన్నారు.

రావిగూడెం గ్రామంలో చేపట్టిన రెవెన్యూ సదస్సులో భూ సమస్యలకు సంబంధించి అధికారులు 64 దరఖాస్తులు వివిధ భూ సమస్యలకు సంబంధించి స్వీకరించారు. స్వీకరించిన దరఖాస్తులకు అధికారులు రశీదులు అందజేశారు.

షెడ్యూల్ ప్రకారం మండలంలోని బోదలబండ గ్రామంలో ఆదివారం తహసీల్దార్ తఫజ్జుల్ హుస్సేన్ రెవెన్యూ సదస్సు నిర్వహించి 103 దరఖాస్తులు వివిధ భూ సమస్యలపై గ్రామస్థుల నుండి స్వీకరించి, దరఖాస్తుదారులకు రశీదులు అందించారు.

ఈ కార్యక్రమంలో ఎస్డీసి, పాలేరు నియోజకవర్గ నోడల్ అధికారిణి ఎం. రాజేశ్వరి, మండల తహసిల్దార్ వెంకటేశ్వర్లు, నాయబ్ తహసీల్దార్ ఇమ్రాన్, ఆర్ఐ లు శ్రీనివాస్, రవి, రైతులు, వివిధ వర్గాల ప్రజలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బంజారాలకు ఎస్ టి రిజర్వేషన్ కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీదే

### -ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:** ఆదివారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల పరిషత్ కార్యాలయ ప్రాగణం నందు శ్రీశ్రీశ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ బోగ్ బండార్ వేడుకల్లో ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి పాల్గొన్నారు వారితోపాటు మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు శ్రీ పోరిక బలరాం నాయక్ డోర్నకల్ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ తో





కలిసి బంజారా ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ బంజారాలకు ఎస్టీ రిజర్వేషన్ కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అని అన్నారు 1975 కు ముందు లంబాడీలకు ఎస్టి రిజర్వేషన్ లేదని, స్వర్గీయ నూకల రామచంద్రారెడ్డి గారి ప్రత్యేక చొరవతో ఆనాటి ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ తో మాట్లాడి లంబాడీలకు ఎస్టీ రిజర్వేషన్ కల్పించడం జరిగిందని చెప్పారు బంజారాలు భాష, సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడి భావి తరాలకు అందించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జెన్నా రెడ్డి భరత్ చంద్రారెడ్డి నాయకులు నూకల అభినవ రెడ్డి, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు కొప్పుల చంద్రశేఖర్, వంటి కొమ్ము యుగంధర్ రెడ్డి, గంధసిరి అంబరీష్, పి రఘువీరారెడ్డి, కొంపెల్లి శ్రీనివాసరెడ్డి, భానోత్ రామ్ లాల్ తదితరులు పాల్గొన్నారు

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
ఎడిటర్: బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
సోమవారం 21-04- 2024



# సర్వజ్ఞ స్కూల్లో చిన్నారుల ప్రతిభకు వేదికైన స్పార్కిల్స్ డే

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
ఖమ్మం పట్టణం వీడీవోస్ కాలనీ, నందు గల సర్వజ్ఞ స్కూల్ నందు శనివారం ప్రీ-ప్రైమరీ గ్రాడ్యుయేషన్ డే మరియు సర్వజ్ఞ స్పార్కిల్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించిన ప్రీ-ప్రైమరీ గ్రాడ్యుయేషన్ డే మరియు సర్వజ్ఞ స్పార్కిల్స్ డే వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకలు వీడీవోస్ కాలనీలోని వేదిక ఫంక్షన్ హాల్లో కన్నుల పండుగగా సాగాయి.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఖమ్మం ఎస్ఆర్ఎ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ బయ్యన్న బాబు,





మాంటిస్సోరి విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ సుధాకర్ మరియు 2 టౌన్ సి.ఐ బాలకృష్ణ విచ్చేశారు. సర్వజ్ఞ విద్యా సంస్థల డైరెక్టర్లు ఆర్.వి. నాగేంద్ర కుమార్ , నీలిమ మరియు ప్రిన్సిపల్ పవిత్ర కూడా ఈ వేడుకల్లో పాల్గొన్నారు. డాక్టర్ టయ్యన్న బాబు గారు మాట్లాడుతూ అమెరికా మరియు ఇండియా ఎడ్యుకేషన్ తేడాలను వివరిస్తూ విద్యార్థులు వాళ్ళ సొంత కాళ్ళ మీద వాళ్ళు నిలబడే విధంగా తల్లిదండ్రులు ప్రోత్సహించి, మరియు చదువు తో పాటు సైతిక విలువలు పెంపొందించుకోవాలి అని వివరించారు. అనంతరం బాలకృష్ణ మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనను గమనించాలని మరియు చదువుతో పాటు నైతిక విలువలు నేర్పాలని ఆయన అన్నారు. తమ వద్దకు వచ్చే అంశాలను ఉ దహరిస్తూ పిల్లల ప్రవర్తనలతో పాటు కావలసిన జాగ్రత్తలను సూచించారు. విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని, లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని చేరుకోవడానికి కృషి చేయాలని సందేశమిచ్చారు. డాక్టర్ సుధాకర్ మాట్లాడుతూ చదువే పెద్ద ఆస్తిగా భావిందాలని తల్లిదండ్రులకు సూచించారు. చిన్న వయస్సు నుండి సరైన విద్యను అందించడం ద్వారా విద్యార్థులు ఉన్నత శిఖరాలను చేరుకోగలరని తెలిపారు. డైరెక్టర్లు ఆర్.వి. నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ సర్వజ్ఞ స్కూల్ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తోందని, వారికి ఉత్తమమైన విద్యను అందించడానికి తమవంతు ప్రయత్నాలు ఎల్లప్పుడూ ఉంటాయని హామీ ఇచ్చారు. తదుపరి పాఠశాల డైరెక్టర్ ఆర్. వి. నీలిమ కార్యక్రమం ముఖ్య సందేశాని ఇస్తూ తల్లిదండ్రులు మరియు ప్రియమైన విద్యార్థులకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు. మన పాఠశాల విద్యార్థుల యొక్క ఎదుగుదలను చూస్తుంటే ఎంతో సంతోషంగా ఉంది. భవిష్యత్తులో మీరు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. మీ భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని ఆశిస్తున్నాను అని అన్నారు. ఈ సందర్భంగా ప్రీ-ప్రైమరీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లను ముఖ్య అతిథులు అందజేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. చిన్నారుల నృత్యాలు, పాటలు మరియు ఇతర ప్రదర్శనలు చూపరులను మంత్రముగ్ధులను చేశాయి. ఈ వేడుకలు విజయవంతం కావడానికి సహకరించిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు సిబ్బందికి సర్వజ్ఞ స్కూల్ యాజమాన్యం ప్రత్యేక కృత్జ్ఞతలు తెలిపింది.

# అకాల వర్షానికి తడిసిన వరి ధాన్యం





**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**
పెద్దమందడి మండలంలోనీ చిలుకటోనీ పల్లి, మోజర్ల, వెల్టూర్, పెద్దమందడి పలు గ్రామాల్లో ఆదివారం ఒక్కసారిగా కురిసిన వర్షానికి వరి కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న ధాన్యం తడిసి ముద్దయింది. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికి అందిన సమయంలో వరి ధాన్యం తడిసి ముద్దవ్వడంతో రైతులు విలవిలలాడుతున్నారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని రైతుల కోరుతున్నారు. రైతులు అధైర్య పడవద్దని తడిసిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఎమ్మెల్యే మేఘా రెడ్డి ఒక ప్రకటనలో వెళ్తున్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన గ్రంధాల చైర్మన్ అవెజ్ చిస్తి



**తెలంగాణ ముచ్చట్లు :** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని టేకుల సోమవారం గ్రామంలో ఎం ఎస్ గార్డెన్స్ లో వలిగొండ మండలం యువజన కాంగ్రెస్ నాయకడు చిన్నపాక నరేందర్ %ఽ% చైతన్య వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేస్ చిస్తి అనంతరం శు భాకాంక్షలు తెలిపారు.

# నాటక రంగ అభివృద్ధికి కృషి చేస్తా

## ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి


**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
నెల నెల వెన్నెల అభ్యుదయ సంస్కృతిక కదంబం ఖమ్మం కళాపరిషత్ మరియు ప్రజా నాట్య మండలి ఖమ్మం జిల్లా కమిటీ వారి సహకారము తో అమరజీవి అన్నాబత్తుల రవీంద్రనాద్ కళాసాంకృతిక సంస్థ ఖమ్మం వారి ఆధ్వర్యంలో భక్త రామదాసు కళాక్షేత్రం ఖమ్మం నందు సిరిమువ్వ కల్చరల్ హైదరాబాద్ వారిచే 93 వ నెల నెలా వెన్నెల -హక్కు నాటిక ప్రదర్శన కార్యక్రమాన్ని ఈ సాయంత్రం ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి





ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 93 నెలలుగా నెల నెలా వెన్నెల కార్యక్రమాన్ని కొనసాగించడం అభినందనీయం అన్నారు. నేడు కనుమరుగవుతున్న నాటక రంగాన్ని బతికించాలని ఎన్నో అడ్డంకులు ఎదురైనా వాటిని ఎదుర్కొంటూ నాటక రంగాన్ని బ్రతికిస్తున్న నిర్వహకుల కృషి అభినందనీయం అన్నారు. ఖమ్మం కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి భక్త రామదాసు కళాక్షేత్ర అభివృద్ధికి మరియు నాటక రంగ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో నాటక రంగ రక్షణకు ఎల్లప్పుడూ తన సహకారం ఉంటుందని అభయమిచ్చారు. హక్కు నాటిక ప్రదర్శనను ప్రేక్షకులతో కలసి వీక్షించారు తర్వాత పలువురు కళాకారులకు బహుమతులు అందజేశారు. నెల నెల వెన్నెల కార్యక్రమా నిర్వాహకులు ఎంపీ ని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమములో అధ్యకులు మోటామర్రి జగన్మోహన్ రావు , కార్యదర్శి అన్నబత్తుల సుబ్రమణ్యకుమార్, కె దేవేంద్ర, డా. నాగబతిని రవి, నామ లక్ష్మీ నారాయణ, వేముల సధానంద్ మరియు ప్రముఖ న్యాయ వాదులు ముదిరెడ్డి నిరంజన్ రెడ్డి , స్వామి రమేష్ కుమార్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కొప్పుల చంద్రశేఖర్, కంపాటి వెంకన్న , పాప నాయక్ , యం. డి మాజీద్ కానుగులు రాధాకృష్ణ తదితుర్లు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబు పుట్టిన రోజు సందర్భంగా టీటీడీ అన్నప్రసాదానికి భారీ విరాళం



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా టీటీడీ అన్న ప్రసాద పథకానికి రూ.44 లక్షలు విరాళం అందించారు. ఈ విషయాన్ని టీటీడీ ఒక ప్రకటనలో తెలిపింది. చంద్రబాబు 75 పుట్టినరోజు సందర్భంగా తిరుమలలోని తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాద కేంద్రంలో ఒక రోజు అన్న ప్రసాద వితరణకు భాష్యం విద్యా సంస్థల అధినేత భాష్యం రామకృష్ణ రూ.44 లక్షలు విరాళంగా అందించారు. ఈ సందర్భంగా టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, అదనపు ఈఓ సీహెచ్ వెంకయ్య చౌదరి దాతతో కలిసి అన్న ప్రసాద కేంద్రంలో భక్తులకు అన్న ప్రసాదాలను స్వయంగా వడ్డించారు.అన్న ప్రసాదాల రుచి, నాణ్యతపై నెల్లూరు, గుంటూరు, హైదరాబాద్, కర్నూలు భక్తుల నుండి అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. భక్తులందరూ రుచి, నాణ్యత అద్భుతంగా ఉందని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఓ రాజేంద్ర, వీజీఓ సురేంద్ర, అన్నప్రసాదాల ప్రత్యేక అధికారి శాస్త్రీ తదితర అధికారులు పాల్గొన్నారు.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
TELTEL12273
తెలుగు దిన పత్రిక

# వక్ఫ్ సవరణ చట్టం 2025 రాజ్యాంగ వ్యతిరేకం..

- మరో విభజనకు బిజెపి కుట్రలు... నేడు ముస్లింలు... రేపు క్రిస్టియన్స్ టార్గెట్..
- సంఘటిత ఉద్యమాల ద్వారానే బీజేపీ కుట్రలను తిప్పి కొట్టాలి..
- పలు పార్టీల, ప్రజాసంఘాల నాయ కులు..

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
వక్ఫ్ సవరణ చట్టం 2025 రాజ్యాంగ వ్యతిరేకమని , దేశంలో మరో విభజనకు బిజెపి కుట్ర పన్నుతోందని , వక్ఫ్ సవరణ చట్టం పేరుతో ముస్లింలను టార్గెట్ చేసిన భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం రేపు క్రిస్టియన్లను కూడా టార్గెట్ చేయనుందని , సంఘటిత ఉద్యమాల ద్వారానే దీనిని మనం తీపి కొట్టాల్సిన అవసరం ఉందని పలు పార్టీల నాయకులు , ప్రజా సంఘాల బాధ్యులు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక ఎస్ ఆర్ కన్వెన్షన్ హాలు లో ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా ఖమ్మం యూనిట్ ఆధ్వర్యంలో మహమ్మద్ అసద్ అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో వారు మాట్లాడారు. తొలుత జమాతే ఇస్లామీ హింద్ నాయకులు మహమ్మద్ సాదిక్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యానికి రాజ్యాంగమే ఊపిరి అని , కేంద్రంలోని ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ సవరణ చట్టం రాజ్యాంగ వ్యతిరేకం కాబట్టి ప్రభుత్వం ఈ చట్టాన్ని ఉపసంహరించుకునే అంతవరకు ప్రణాళిక బద్ధమైన





కార్యాచరణ తలపెట్టాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగ పీఠికను చదివి ,వినిపించి , దాని స్ఫూర్తిని కాపాడుకోవాలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ గతంలో ముస్లిం మైనార్టీల లక్ష్యంగా తీసుకువచ్చిన సి ఏ ఏ, ఎన్ఆర్సి లకు వ్యతిరేకంగా పోరాడిన విషయాన్ని గుర్తు చేస్తూ మత స్వేచ్ఛను హరిస్తున్న వంటి వక్ఫ్ సవరణ చట్టం తో మరోసారి బిజెపి ప్రభుత్వం మతకలహాలను రెచ్చగొట్టాలని చూస్తోందనీ ఆరోపించారు. తమ నాయకుడు రాహుల్ గాంధీ చేపట్టిన పాదయాత్ర మతసామరస్యం కోసం అని , వక్ఫ్ సవరణ చట్టం కు వ్యతిరేకంగా జరిగే పోరాటాలకు తమ పార్టీ మద్దతు ఇవ్వటమే కాకుండా సంఘీభావం కూడా తెలుపుతుందని స్పష్టం చేశారు.

సిపిఐ జాతీయ నాయకులు బాగా హేమంతరావు మాట్లాడుతూ ముస్లింల ప్రయోజనాలను దెబ్బతీస్తూ వారి మత స్వేచ్ఛ హక్కులను కాలరాసే ఈ వక్ఫ్ చట్టం ప్రమాదకర చట్టమని అభివర్ణించారు. ప్రజాస్వామిక , లౌకిక ,మేధావి వర్గాలు సంఘటితంగా దీనిని వ్యతిరేకిస్తూ పోరాడాలని పిలుపునిచ్చారు. లేకుంటే మరింత ప్రమాదకరమైన చట్టాలు వస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి పార్టీ ఈ దేశాన్ని హిందూ దేశంగా మార్చే క్రమంలో ఒక్కో అడుగు వేస్తోందని , దీనిని గమనిస్తూ ప్రణాళిక బద్ధమైన కార్యాచరణ సిద్ధం చేయాలని పిలుపునిచ్చారు. ఐఎంఏ కార్యదర్శి డాక్టర్ జగదీష్ , కాంగ్రెస్ నేత, మస్జిద్ ఏ ఆయేషా (సదర్) ప్రెసిడెంట్ షేక్ అబ్దుల్ రషీద్,

ప్రజాపంథా మాస్ లైన్ కార్యదర్శి గోకినపల్లి వెంకటేశ్వరరావు , సిపిఎం రాష్ట్ర నాయకులు ఎం . సుబ్బారావు , తెలంగాణ ఉద్యమకారులు డాక్టర్ కెవి కృష్ణారావు, పి డి ఎస్ యు నాయకులు ఆజాద్ , గ్రంథాలయ మాజీ చైర్మన్ ఖమర్ లు మాట్లాడుతూ... వక్ఫ్ సవరణ చట్టం రాజ్యాంగ వ్యతిరేకం, ఈ చట్టం రద్దయేంతవరకు నిర్వహించే ప్రతి పోరాటం లో పాల్గొంటామని హామీ ఇచ్చారు. ప్రముఖ సామాజిక ఉద్యమకారుడు డాక్టర్ గోపీనాథ్ మాట్లాడుతూ.. దేశ విభజనకు కారణం గాంధీ , నెహ్రూ అంటూ నిత్యం ఆరోపించే బిజెపి, ఆర్ఎస్ఎస్ లు మరోసారి దేశ విభజనకు కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. సవాస్కర్ ద్వి జాతి సిద్ధాంతమే దేశ విభజనకు దారి తీసిన విషయాన్ని గుర్తుంచుకోవాలని , ఆదాని , అంబానీలకు ఈ భూములను అప్పగించే క్రమంలో వక్ఫ్ సవరణ చట్టం ను ప్రవేశపెట్టారని విమర్శించారు.

ఉత్తర భారతదేశం , దక్షిణ భారతదేశం విభజన వాదాన్ని కూడా బిజెపి ఒక పన్నాగం మొదలు పెట్టిందని , నేడు ముస్లింలను టార్గెట్ చేసిన బిజెపి ప్రభుత్వం రేపు క్రిస్టియన్లను కూడా టార్గెట్ చేయడం ఖాయమని ఆందోళన వ్యక్తం చేశారు.అందుకే సంఘటిత ఉద్యమాల ద్వారానే ఇటువంటి చట్టాలను తీపి కొట్టాలని పిలుపునిచ్చారు.

ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు ఖమ్మం యూనిట్ బాధ్యులు మహమ్మద్ అసద్. మాట్లాడుతూ.. యూపీఏ హయాంలో ప్రతిపక్షంలో కూర్చున్న నేటి బిజెపి ఆనాడు వక్ఫ్ బోర్డు బలోపేతం చేసే సవరణలకు మద్దతు పలికిందని గుర్తు చేస్తూ నేడు రాజ్యాంగం , ప్రజాస్వామ్యం కు వ్యతిరేకంగా వక్ఫ్ సవరణ చట్టం 2025 ను రూపొందించడం వెనుక




కుట్రలను నిషితంగా పరిశీలించాలన్నారు.

మరో ఆల్ ఇండియా పర్సనల్ లా బోర్డు సభ్యులు మౌలానా మొహమ్మద్ సయాద్ అహ్మద్ ఖాష్మీ మాట్లాడుతూ..ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో పలువురు ఇచ్చిన సలహాలు , సూచనలను పైన నివేదిస్తామని , దేశవ్యాప్త కాలమాన పరిస్థితులను గమనిస్తూ ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు ప్రణాళికబద్ధ కార్యాచరణ ప్రకటిస్తుందని స్పష్టం చేస్తూ ఈనెల 30వ తేదీన రాత్రి 9 గంటల ప్రాంతంలో పది నిమిషాల పాటు తమ తమ ఇళ్లల్లో విద్యుత్ సరఫరా నిలుపుదల చేసి వక్ఫ్ సవరణ చట్టం 2025 పై నిరసన ప్రకటించాలని పిలుపునిచ్చారు. ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు మరో సభ్యులు మహమ్మద్ ఇలియాస్ మాట్లాడుతూ..దేశంలో తొమ్మిది లక్షల ఎకరాల వక్ఫ్ భూమి , ఈ భూమిలో వెలసిన మదర్సాలపై కేంద్ర ప్రభుత్వ కన్ను పడిందని , దీనిని హస్తగతం చేసుకోవడంతోపాటు అంబానీ , ఆదానిల కు కట్టబెట్టే కుట్రలో భాగంగా వక్ఫ్ సవరణ చట్టం 2025 ను తీసుకొచ్చారని ఆరోపించారు. ఇది ప్రమాదకరమైన ధోరణి అని ముస్లింలకు మాత్రమే కాకుండా మిగతా వారికి కూడా ప్రమాద మేనని పేర్కొన్నారు.

వక్ఫ్ చట్టంతో పాటు , ఆర్టీఐ చట్ట%శీ% నిర్వీర్య%శీ%..కొత్తపల్లి శ్రీనివాస రెడ్డి టి డబ్ల్యూ జే ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి..

వక్ఫ్ బోర్డు సవరణ చట్టం-2025 కేవలం ముస్లింలకు సంబంధించిన వ్యవహారంగా చూస్తే పొరపాటని, ఇప్పటికే ఆర్టీఐ చట్టాన్ని నిర్వీర్యం చేసే ప్రక్రియ కొనసాగుతోందని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఖమ్మం జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి హెచ్చరించారు. వక్ఫ్ చట్టాన్ని ఏ రకంగానైతే సవరణ చేస్తున్నారో సమాచార హక్కు చట్టంలోనూ సమూల మార్పులు తీసుకొస్తున్నారని తెలిపారు. ఆర్టీఐ 2005 చట్టం స్థానంలో డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ (డీపీడీపీ) 2023ను తీసుకొచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇదీ ఎలాంటి వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోవడాన్ని నిషేధిస్తుందన్నారు. పది పదేహేను ఏళ్లలో ఆర్టీఐ చట్టమనేదే లేకుండా పోతుందని సుప్రీం కోర్టు న్యాయమూర్తులే ఆందోళన వ్యక్తం చేసిన విషయాన్ని ప్రస్తావించారు. కలిసి వచ్చే పార్టీలతో వివిధ సంఘాలతో ఉద్యమాలు పోరాటాలు సంఘటితంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ముఫ్తీ రవూఫ్ దివ్య గ్రంథం ఖురాన్ పఠనం , ముఫ్తీ జలాలుద్దీన్ దువా చేశారు. ఈకార్యక్రమంలో మౌలానా అబ్దుల్ సత్తార్ , లింగాల రవికుమార్ , భాష , పుల్లారావు , దండి భాస్కర్ , మహమ్మద్ సలాం , అశోక్ , కిషన్ నాయక్ , ఎంపీజే ఖాసీం , జే ఐ హెచ్ నాయకులు ఖలీల్ అహ్మద్ ఖాన్ , ముజీబ్ , కాంగ్రెస్ నాయకులు చోటే బాబా తదితరులు పాల్గొన్నారు.

# తులసి వనంలో గంజాయి మొక్కలు మొలుస్తున్నాయి. కూకటి వేళ్ళతో పెకిలించాలి.

## -ఐద్వా జాతీయ నాయకురాలు జ్యోతి




**తెలంగాణ ముచ్చట్లు :** తెలంగాణ సాయుధ పోరాటం నడిపి నిజాం రజాకార్ ల , దొరల తరిమిన గడ్డపై తులసి వనంలో గంజాయి మొక్కల లాగా మతోన్మాద పార్టీలు పాగా వేయడంకోసం ప్రయత్నిస్తున్నాయని మతోన్మాద పార్టీ లను కూకటివేళ్లతో పెకిలించివేయాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా ) జాతీయ నాయకురాలు జ్యోతి గారు మహిళకు ,ప్రజలకు పిలుపునిచ్చారు. మహిళా హక్కుల పరిరక్షణ కోరుతూ ఐద్వా రాష్ట్ర కమిటి ఆధ్వర్యంలో చేపట్టిన రాష్ట్ర యాత్ర శనివారం రాత్రి యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రానికి చేరుకున్న సందర్భంగా అంబేద్కర్ విగ్రహం నుండి ప్రిన్స్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం ప్రిన్స్ చౌరస్తాలో ఐద్వా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ అధ్యక్షతన సభ నిర్వహించడం జరిగింది.ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన జ్యోతి గారు మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చిన నుండి దేశంలో మహిళలపై లైంగిక వేధింపులు , హింస పెరిగిందని బీజేపీ పాలిత మణిపూర్ రాష్ట్రం నడి బజారులో భారత మతాలను నగ్నంగా ఊరేగించిన ఘటన యావత్ దేశం సిగ్గుతో తలదించుకుందని గుర్తుచేశారు. నేషనల్ క్రైమ్ రికార్డ్ బ్యూరో సమాచారం ప్రకారం రోజు 86 మంది మహిళలపై అఘాయత్యాలు జరుగుతున్నాయని, దేశంలో ప్రతి 17 నిమిషాలకు ఒక భారత మాతపై అఘాయిత్యం జరుగుతున్నదని బిజెపి పాలనకు ఈ ఘటనలే నిదర్శనమన్నారు. రెజ్లింగ్ సమాఖ్య మాజీ అధ్యక్షులు, బిజెపి నాయకులు బ్రీజ్ భూషణ్ సింగ్ మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడ్డ కనీసం అతనిని బిజెపి మోదీ ప్రభుత్వం శిక్షించ లేదని ఇది బిజెపి నిజస్వరూపమని తెలియ జేశారు.ఐద్వా రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు అరుణ జ్యోతి , మల్లు లక్ష్మి గారు, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బుగ్గవీటి సరళ గారు మాట్లాడుతూ మహిళలు వంటింటికే పరిమితం కావాలని మనువాద సిద్ధాంత బిజెపి చెప్తుందని కానీ నేడు కాలం మారిందని మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని తెలియజేశారు.మోడీ ప్రభుత్వం మహిళల శ్రమ దోపిడీ కోసం 12 గంటలు లేబర్ కోడ్ ల రూపంలో తీసుకొచ్చారని దీనికి వ్యతిరేకంగా మహిళలు హక్కుల కోసం ఎనిమిది గంటల పని కోసం సావిత్రి బాయిపూలే స్ఫూర్తితో ఉద్యమించాలని పిలుపునిచ్చారు.


# నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ముద్దాంగుల నరసింహ దంపతులు





**తెలంగాణ ముచ్చట్లు :** సంస్థాన్ నారాయణపూర్ మండల వెంకంబావితండా గ్రామానికి చెందిన పానుగోతు రాజు నాయక్- వసంత దంపతుల కుమార్తె భూమిక- మోహన్ నాయక్ వివాహం శ్రీ వెంకటేశ్వర గార్డెన్ ఫంక్షన్ హాల్ లో వారి వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ముద్దంగుల నరసింహ దంపతులు%�G% ఉప్పల లింగస్వామి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ, గునిగంటి రాజు, ఆంధ్రప్రభ రిపోర్టర్ కొండ శ్రీకాంత్ గౌడ్, నమస్తే తెలంగాణ రిపోర్టర్ పాష, యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఉప్పల నాగరాజు, యువజన కాంగ్రెస్ కార్యదర్శి కొండ నవీన్ గౌడ్, ఏపూరి బిక్షమయ్య, బన్నీ, మున్న తదితరులు పాల్గొన్నారు.

# సినిమా



## నానికి కోడలిగా.. విజయ్ దేవరకొండ భార్యగా కనిపించిన హీరోయిన్..

సాధారణంగా సినీరంగంలో ఏ కాంబినేషన్ ఎలా సెట్టవుతుందో అస్సలు ఊహించలేము. ఒక హీరోకు భార్యగా, ప్రేయసిగా కనిపించిన హీరోయిన్.. మరో హీరోకు మాత్రం చెల్లిగా, అక్కగా, వదినగా కనిపిస్తుంది. అయితే ఒక్కో జోడికి అభిమానుల్లో మాత్రం ప్రత్యేక స్థానం ఉంటుంది. అయితే ఓ హీరోయిన్ కెరీర్ తొలినాళ్లల్లో న్యాచురల్ స్టార్ నాని కోడలిగా కనిపించింది. ఆ తర్వాత మరో హీరోకు భార్యగా కనిపించింది. కట్ చేస్తే.. కొన్నాళ్లు గ్యాప్ తీసుకున్న ఈ అమ్మడు.. ఇప్పుడు సీనియర్ హీరో సరసన నటించి భారీ విజయాన్ని అందుకుంది. ఇంతకీ ఈ హీరోయిన్ ఎవరో తెలుసా.. ? ప్రస్తుతం తెలుగు సినీపరిశ్రమలో ఆమె పేరు మారుమోగుతుంది. ఇటీవలే చిన్న సినిమాతో థియేటర్లలోకి వచ్చి భారీ విజయాన్ని ఖాతాలో వేసుకుంది. ఆమె మరెవరో కాదు.. హీరోయిన్ ఐశ్వర్య రాజేశ్.ఐశ్వర్య రాజేశ్.. అచ్చ తెలుగమ్మాయి. ఒకప్పుడు తెలుగులో హీరోగా కొనసాగిన రాజేశ్ కూతురు. చిన్నప్పుడే సినీరంగంలోకి అడుగుపెట్టింది. కానీ ఎక్కువగా తమిళ సినిమాల్లోనే నటించి కోలీవుడ్ ఇండస్ట్రీలో టాప్ హీరోయిన్ అయ్యింది. తెలుగమ్మాయి అయినప్పటికీ ఈ ముద్దుగుమ్మకు టాలీవుడ్ లో అంతగా ఆఫర్స్ రాలేదు. రాజేంద్ర ప్రసాద్ నటించిన రాంబంటు సినిమాలో చైల్డ్ ఆర్టిస్టుగా నటించింది. ఆ తర్వాత పదేళ్లపాటు సినిమాలకు దూరంగా ఉండిపోయింది. 2010లో ఇంద్రసేనా మూవీతో కోలీవుడ్ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. ఆ తర్వాత వరుస ఆఫర్స్ అందుకుంటూ బిజీ హీరోయిన్ గా మారిపోయింది. దాదాపు 9 ఏళ్లు వరుస సినిమాల్లో నటిస్తూ టాప్ నటిగా మారింది.ఆ తర్వాత 2019లో కౌసల్య కృష్ణమూర్తి సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. ఆ తర్వాత విజయ్ దేవరకొండ నటించిన వరల్డ్ ఫేమస్ లవర్ సినిమాలో హీరో భార్యగా కనిపించింది. ఈ సినిమాలో సహజ నటనతో కట్టిపడేసింది. ఆ తర్వాత టక్ జగదీష్ సినిమాలో నాని మేనకోడలిగా నటించింది. కానీ ఈ రెండు చిత్రాల తర్వాత ఐశ్వర్యకు సరైన ఆఫర్స్ రాలేదు. సాయి ధరమ్ తేజ్ జోడిగా రిపబ్లిక్ మూవీలో కనిపించినప్పటికీ ఈ మూవీ డిజాస్టర్ అయ్యింది. ఇక ఇటీవలే వెంకటేశ్ సరసన సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో మరోసారి తెలుగులోకి ఎంట్రీ ఇచ్చింది. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద రూ.300కోట్లకు పైగా వసూలు చేసింది. ఇందులో భాగ్యం పాత్రలో అద్భుతమైన నటనతో మంచి మార్కులు కొట్టేసింది.



## ఎండాకాలంలో వచ్చే కడుపునొప్పికి ఇదే మ్యాజికల్ రెమిడీ.



వేసవి కాలంలో అజీర్ణం, గ్యాస్, వాంతులు, తలనొప్పి, కడుపు నొప్పి వంటి పొట్ట సంబంధిత సమస్యలు సర్వసాధారణం. ఈ సమస్యలకు వేడి, నీటి కలుషితం, తప్పుడు ఆహార అలవాట్లు కారణం కావచ్చు. అయితే, మీ ఆహారంలో కొన్ని చిన్న మార్పులు చేయడం ద్వారా ఈ సమస్యల నుండి ఉపశమనం పొందవచ్చు. వేసవిలో పొట్టను చల్లగా ఉంచడానికి ఆరోగ్యకరమైన జీర్ణవ్యవస్థ కోసం మీ డైట్ లో ఏయే ఆహారాలను చేర్చాలో తెలుసుకుందాం.అరటిపండు:

అరటిపండు పొట్టలో ఆమ్ల స్థాయిలను నియంత్రించడంలో సహాయపడే పొటాషియం లెవెల్స్ ను అధిక మొత్తంలో కలిగి ఉంటుంది. ఇది పొట్టలో ఆమ్లతను తగ్గించి, సున్నితమైన పొరను ఏర్పరుస్తుంది, ఇది వేడి నుండి రక్షణ కల్పిస్తుంది. ప్రతిరోజూ ఒక అరటిపండు తినడం వల్ల జీర్ణ సమస్యలు తగ్గుతాయి. ఇది %దీ=ూు% డైట్ (అరటిపండు, బియ్యం, యాపిల్‌సాస్, టోస్ట్) లో భాగం, ఇది జీర్ణవ్యవస్థకు సులభంగా ఉంటుంది.

పుదీనా:వేసవిలో పుదీనా సులభంగా లభిస్తుంది. ఇది పొట్టలో ఆమ్లతను తగ్గించడంలో సహాయపడుతుంది. పుదీనా ఆకులను చట్నీ లేదా పెరుగులో కలిపి తినవచ్చు లేదా ఒక గ్లాసు నీటిలో కొన్ని ఆకులను వేసి మరిగించి తాగవచ్చు. పుదీనాలోని మెంథాల్ జీర్ణ సమస్యలను దూరంగా ఉంచుతుంది అజీర్ణం నుండి ఉపశమనం కలిగిస్తుంది.

సోంపు (ఫెన్నెల్):సోంపు పొట్టను చల్లగా ఉంచడంలో వేడి వల్ల కలిగే చికాకును శాంతపరచడంలో సహాయపడుతుంది. భోజనం తర్వాత సోంపు మిశ్రీ (రాక్ షుగర్) తినడం వల్ల ఆమ్లతను తగ్గించవచ్చు. సోంపు నీటిని తాగడం కూడా ఒక మంచి ఎంపిక. ఇది జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది గ్యాస్ సమస్యలను నివారిస్తుంది.


చల్లని పాలు:వేసవిలో వేడి పాలు ఇష్టపడని వారు చల్లని పాలను తాగవచ్చు. రోజూ ఉదయం ఒక కప్పు చల్లని పాలు తాగడం వల్ల కాల్షియం లభిస్తుంది మరియు పొట్టలో వేడిని తగ్గిస్తుంది. చల్లని పాలు ఆమ్లతను నియంత్రించి, పొట్టకు చల్లదనాన్ని అందిస్తాయి.

తులసి ఆకులు:తులసి ఆకులు వేసవిలో రోజూ తినడం ద్వారా పొట్టలో నీటి స్థాయిని పెంచవచ్చు, ఇది ఆమ్లతను తగ్గిస్తుంది. ఖాళీ కడుపుతో తులసి ఆకులను నమలడం లేదా తులసి ఆకుల టీ తాగడం వల్ల జీర్ణవ్యవస్థ మెరుగుపడుతుంది. తులసి ఆకులు మసాలా ఆహారాన్ని జీర్ణం చేయడంలో కూడా సహాయపడతాయి.

వేసవిలో ఆహార అలవాట్లువేసవిలో పొట్ట సమస్యలను నివారించడానికి కొన్ని ఆహార అలవాట్లను అనుసరించడం ముఖ్యం. లేకపోతే, తప్పుడు ఆహారం జీర్ణ సమస్యలను మరింత తీవ్రతరం చేయవచ్చు. కింది చిట్కాలు ఈ సీజన్‌లో మీ జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి:

జీర్ణవ్యవస్థ వేసవిలో సున్నితంగా ఉంటుంది, కాబట్టి భారీ ఆహారాన్ని నివారించండి. బదులుగా, ఖిచ్డీ, పెరుగు అన్నం, లేదా తేలికైన కూరగాయల సూప్‌లను ఎంచుకోండి. ఇవి సులభంగా జీర్ణమవుతాయి మరియు పొట్టపై ఒత్తిడిని తగ్గిస్తాయి. అధిక మసాలా లేదా వేయించిన ఆహారాలు పొట్టలో వేడిని పెంచి, ఆమ్లత, గుండెల్లో మంట, లేదా గ్యాస్ సమస్యలను కలిగిస్తాయి. వీటిని తగ్గించి, బదులుగా సీజనల్ పండ్లు మరియు కూరగాయలను ఎక్కువగా తినండి.

## మీ పాత క్రెడిట్ కార్డు లేదా బ్యాంక్ ఖాతాను మూసివేస్తున్నారా?



చాలా బ్యాంకులు ఇప్పుడు పొదుపు ఖాతాలను తెరవడానికి మంచి ఆఫర్లను అందిస్తున్నాయి. ఆ ఆఫర్లకు ఆకర్షితులై మీరు కొత్త సేవింగ్స్ బ్యాంకు ఖాతాలను తెరుస్తారు. మీరు మీ పాత బ్యాంక్ ఖాతాను ఉపయోగించడం మానేస్తారు. లేదా మీరు కొత్త ఉద్యోగం ప్రారంభించినప్పుడు బ్యాంకు ఖాతాను ఏర్పాటు చేసుకోవచ్చు. మీరు ఇప్పటికీ పాత బ్యాంకు ఖాతాను మూసివేయవచ్చు. అయితే, మీరు సంవత్సరాలుగా ఉపయోగిస్తున్న బ్యాంక్ ఖాతా, క్రెడిట్ కార్డును మూసివేసే ముందు ఒకటికి రెండుసార్లు ఆలోచించండి. మీ క్రెడిట్ చరిత్ర కొద్దిగా తగ్గిపోవచ్చు. దీని వల్ల మీ క్రెడిట్ స్కోర్‌కు స్వల్ప ఆటంకం ఏర్పడవచ్చు.పాత ఖాతాను మూసివేయడంలో సమస్య ఏమిటి?

మీరు వివిధ బ్యాంకుల నుండి ఎన్ని రుణాలు తీసుకున్నా, అవన్నీ మీ పాన్ నంబర్‌తో అనుసంధానించబడి ఉంటాయి. అందువలన మీ రుణ తిరిగి చెల్లించే ప్రవర్తన కాలక్రమేణా స్థిరంగా ఉంటుంది. అయితే మీరు బ్యాంక్ ఖాతాను లేదా క్రెడిట్ కార్డును శాశ్వతంగా మూసివేస్తే, మీ క్రెడిట్ చరిత్ర కుదించవచ్చు. ముఖ్యంగా మీరు చాలా సంవత్సరాలుగా క్రమం తప్పకుండా ఉపయోగిస్తున్న క్రెడిట్ కార్డును వీలైనంత వరకు ఉంచుకోవడానికి ప్రయత్నించండి. వార్షిక రుసుము చాలా ఎక్కువగా ఉందని మీరు అనుకుంటే, బ్యాంకుతో మాట్లాడి వార్షిక రుసుములో తగ్గింపును అభ్యర్థించండి. మీ పాత క్రెడిట్ కార్డును వీలైనంత ఎక్కువగా ఉపయోగించడం కొనసాగించడానికి ప్రాధాన్యత ఇవ్వండి. మీరు ఇలా చేసినప్పుడు మీ క్రెడిట్ చరిత్ర చాలా ఉంటుంది. మీరు రుణం కోసం దరఖాస్తు చేసుకున్నప్పుడు బ్యాంకులు మీపై ఎక్కువ నమ్మకం ఉంచుతాయి. తక్కువ వడ్డీ రేటుతో ఎక్కువ రుణ మొత్తాన్ని పొందే అవకాశం ఉంది.

## ఐపీఎల్‌లో కొత్త చరిత్ర లిఖించిన విరాట్ కోహ్లీ!




ఐపీఎల్‌లో విరాట్ కోహ్లీ సరికొత్త రికార్డును నమోదు చేశాడు. ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక ఫిఫ్టీ ప్లస్ స్కోర్లు చేసిన ప్లేయర్‌గా నిలిచాడు. ఆదివారం ముల్లాన్‌పూర్ వేదికగా పంజాబ్ కింగ్స్‌లో జరిగిన మ్యాచ్‌లో కోహ్లీ 73 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. ఛేజ్ మాస్టర్‌గా తనకున్న బిరుదును నిలబెట్టుకుంటూ మరోసారి సూపర్ నాక్‌తో మ్యాచ్‌ను ఒంటిచేత్తో గెలిపించాడు. గత మ్యాచ్‌లో ఇదే పంజాబ్ కింగ్స్‌పై సొంత గ్రౌండ్ చిన్నస్వామి స్టేడియంలో ఓడిపోయిన ఆర్సీబీ.. రెండు రోజులు తిరక్కముందే.. పంజాబ్ హెూం గ్రౌండ్‌లో వాళ్లను మట్టికరిపించింది.అయితే.. ఈ మ్యాచ్‌లో 54 బంతుల్లో 7 ఫోర్లు, ఒక సిక్స్‌తో 73 పరుగులు చేసి కోహ్లీ, తన ఐపీఎల్ కెరీర్‌లో 59వ హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఓవరాల్‌గా 50 కంటే ఎక్కువ స్కోర్‌ను కోహ్లీ 67 సార్లు బాదేశాడు. ఇది ఐపీఎల్ హిస్టరీలోనే అత్యధికం.కోహ్లీ కంటే ముందు డేవిడ్ వార్నర్ ఐపీఎల్‌లో అత్యధిక ఫిఫ్టీ ప్లస్ సోర్లు కలిగి ఉన్నాడు. వార్నర్ 62 హాఫ్ సెంచరీలు, 4 సెంచరీలతో 66 సార్లు 50 కంటే ఎక్కువ పరుగులు చేశాడు. కోహ్లీ 59 హాఫ్ సెంచరీలు, 8 సెంచరీలతో 67 సార్లు 50 కంటే ఎక్కవ రన్స్ చేశాడు.ఇక మూడో స్థానంలో టీమిండియా బ్యాటర్ శిఖర్ ధావన్ ఉన్నాడు. ధావన్ 53 సార్లు 50 కంటే ఎక్కువ రన్స్ కొట్టాడు. అందులో 51 హాఫ్ సెంచరీలు, 2 సెంచరీలు ఉన్నాయి.అలాగే నాలుగో ప్లేస్‌లో రోహిత్ శర్మ ఉన్నాడు. రోహిత్ తన జెర్సీ నంబర్ 45కు న్యాయం చేస్తూ.. 45 సార్లు 50 కంటే ఎక్కువ పరుగులు సాధించాడు. అందులో 43 హాఫ్ సెంచరీలు, రెండు సెంచరీలు ఉన్నాయి.ఇక ఐదో ప్లేస్‌లో కేఎల్ రాహుల్ ఉన్నాడు. రాహుల్ 43 సార్లు 50 కంటే ఎక్కువ రన్స్ చేశాడు. అందులో 39 హాఫ్ సెంచరీలు, 4 సెంచరీలు ఉన్నాయి. విరాట్ కోహ్లీ మరో నాలుగు హాఫ్ సెంచరీలు సాధిస్తే.. ఐపీఎల్ చరిత్రలో అత్యధిక హాఫ్ సెంచరీలు చేసిన రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు. ఇప్పటికైతే.. అత్యధిక సెంచరీలు, అత్యధిక 50 ప్లస్ స్కోర్లు చేసిన రికార్డు తన పేరిటే ఉన్నాయి.


Printed,Published and Owned by RAJESH BOLLEPAKA, Printed at Amulya Publications and Printers Graphics, H.No:2-19/1, Thatikayala, Dharmasagar, Hanmakonda, 506151 and Published at H.No:2-19/1, Thatikayala, Dharmasag Hanmakonda, 506151.Editor: BOLLEPAKA RAJESH. RNI:TELTEL/2013/ 88710. Contact: 9493669669. Email: telanganamuchatlu.in@gmail.com.Website : www.telanganamuchatlu.in